క్లుప్తంగా

ఆంజనేయస్వామి జ్యోతి మహోత్సవం



మాగనూర్: మండలంలోని కొత్తపల్లిలో ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం పవ మహోత్సవం నిర్వహించగా మధ్యాహ్నం నుంచి జ్యోతుల కార్యక్రమం కనులపండువగా సాగింది. ఈ జాతర మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున రథోత్సవం, సాయంత్రం పాలుట్లు, సందెపురాళ్ల పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ప్రజాపంథా పట్టణ కమిటీ ఎన్నిక

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని భగత్‌సింగ్ నగర్‌లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి.రాము సమక్షంలో నసీర్ అహ్మద్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ప్రజాపంథా పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా నారాయణ, సహాయ కార్యదర్శిగా అరుణోదయ అంజి, మండల కార్యదర్శిగా నరసింహా, రామకృష్ణ, రెడ్డప్ప, సాధిక్, సలీంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.కాశీనాథ్, నాయకులు కాలేశ్వర్, ప్రసాద్, సతీష్, దేవేందర్, నర్సింగ్, సునీత, మంజుల, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేపట్టాలి



మరికల్: దశాబ్దాల కాలంగా ఎదురుస్తున్న పటేల్ సీసీ రోడ్డు పనులను జెడ్పీ వైస్ చైర్ పర్సన్ సురేఖ గురువారం ప్రారంభించారు. ఎన్ఆర్‌జీఎస్ పథకం సీసీరోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్దన్, ఎంపీటీసీ గోపాల్, భాస్కర్, శ్రీకాంత్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



దామరగిద్ద: మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కుంభం శివకుమార్‌రెడ్డి పర్యటించారు. కాన్‌కుర్తిలో మృతిచెందిన మాజీ ఎంపీటీసీ రాఘవేందర్, ఉపాధ్యాయుడు మణికంఠ కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ముస్తాపేట్‌లో పర్యటించారు.

కుటుంబాన్ని ఆదుకోవాలి

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద బుధవారం రాత్రి పట్టణానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రీ బాలు బొలేరా వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో మృతిచెందారు. మేస్త్రీ బాలు మృతిచెందడంపై సీఐటీయూ నాయకులు వెంకట్రామిరెడ్డి, బాల్‌రాం సంతాపం తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

'అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం'

అమరచింత: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిస్తోందని.. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లవుతున్నా, మండలంలోని ధర్మాపురం గ్రామానికి బీటీ రహదారి నిర్మించకపోవడం శోచనీయమని, ప్రజలు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ధర్మాపురం గ్రామ కచ్చా రహదారిని ఆయన పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి పనులు చేస్తున్నా.. ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి గ్రామస్తులు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఇప్పటి వరకు స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని.. లేనిపక్షంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి అయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, విష్ణు, తౌఫిక్, తులసీరాజ్, ప్రకాశం పాల్గొన్నారు.



మక్తల్‌లో పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులు



కోస్గిలో పూజలు చేస్తున్న కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



బోయిన్‌పల్లిలో విగ్రహాలతో ఊరేగింపు

కల్యాణం.. కమనీయం



పూసల్‌పహాడ్‌లో సీతారాముల కల్యాణం..



నర్వలో ముస్తాబైన సీతారాముల విగ్రహాలు



కోస్గిలో కొలువుదీరిన సీతారాములు

నారాయణపేట టౌన్: రామనవమి వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మూల హనుమాన్ మందిరంలో ఉదయం సీతారాముల వారి కల్యాణోత్సవంలో భాగంగా వేదపండితులు పంచామృతాభిషేకం, జల, ఫల, క్షీరాభిషేకం, పుష్పాభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి కల్యాణం చేశారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. సాయి హనుమాన్‌మందిర్, గాంధీనగర్ తాయమ్మ భవాని, హనమాన్ మందిరంలో భక్తి శ్రద్ధలతో స్వామివారి డోలారోహనం, కల్యాణ వేడుకలు నిర్వహించారు. బ్రాహ్మణ్‌వాడి రాంమందిరంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష దంపతులు స్వామివారి దర్శించుకున్నారు.

మరికల్: మరికల్ తహసీల్దార్ రాంకోటి కార్యాలయం నుంచి ఆనవాయితీ ప్రకారం కల్యాణ వేడుకలకు తలంబ్రాలు ఊరేగింపుగా తీసుకెళ్లారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ అమరేందర్‌రెడ్డి పంచాయతీ తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పంచాయతీ కార్యాలయం నుంచి దేవాలయం వరకు ర్యాలీ చేపట్టారు.

మక్తల్: పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి దేవాలయం పక్కన రాంలీలా మైదానంలో సీతారాముల కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి దంపతులు పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ వేదిక వద్దకు ముత్యాలను తీసుకువచ్చారు.

నారాయణపేట రూరల్: అప్పిరెడ్డిపల్లి రామదేవుని గుట్టపై కల్యాణ వేడుకను కనుల పండువగా నిర్వహించారు. పలువురు దంపతుల ఆధ్వర్యంలో వివాహ వేడుక జరిపించారు. సింగారం, కొల్లంపల్లి, జాజాపూర్, శేర్నపల్లి, తిర్మలాపూర్, బోయిన్‌పల్లి, బండగొండ, అభంగాపూర్‌లో వేడుకలు నిర్వహించారు.



కృష్ణాలో..



దామరగిద్దలో..

ఊట్కూరు: మండలంలో బిజ్వార్ ఆంజనేయస్వామి దేవాలయం, పాతపేట హనుమాన్ మందిర్, కొల్లూరులో ఆంజనేయస్వామి దేవాలయాల వద్ద కల్యాణాన్ని నిర్వహించారు.

దామరగిద్ద: మండలంలోని గత్ప, విఠలాపూర్, కాన్‌కుర్తి, మద్దెల్‌బీడ్, కంసాన్‌పల్లి, ఉడ్మల్‌గిద్ద, లోకూర్తిలో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు.

మాగనూర్: మండల కేంద్రంలో ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణాన్ని వేదపండితుల వైభవంగా నిర్వహించారు. కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

కోస్గి: పట్టణంలోని రామాలయంతోపాటు కర్నెకోట ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్త జనం మధ్య మంగళ సూత్రధారణతోపాటు తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి హాజరయ్యారు.

కృష్ణా: కున్సిలో వేణుగోపాలస్వామి ప్రభోత్సవాన్ని భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం, సాయంత్రం పాల ఉట్టి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అదే విదంగా గుడెబల్లూర్ పంచాయతీ పరిధిలోని టైరోడ్డు, చెక్‌పోస్టులో శ్రీరామ నవమి ఉత్సవాలను నిర్వహించారు.

నర్వ: మండలంలో పెద్దకడ్మూర్, లంకాల్, రాయికోడ్, పాథర్చేడ్, బెక్కర్‌పల్లి, ఉందేకోడ్, జంగంరెడ్డిపల్లిలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ మూర్తులతో శోభాయాత్రను చేపట్టారు.

మద్దూరు: మండలంలో శ్రీరామాలయంలో ఊరేగింపు, జల్డి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని దోరేపల్లి రామాలయంలో, ఖాజీపూర్‌లో రామలింగేశ్వరస్వామి దేవాలయంలో, దమ్‌గాన్‌పూర్, నిడ్జింత, భూనీడ్‌లో సీతారాముల కల్యాణం జరిపించారు.



కోస్గిలో రాములోరి కల్యాణ వేడుకల్లో భక్తులు



ఊట్కూర్ మండలంలో..



తిర్మలాపూర్‌లో..



జిల్లా కేంద్రంలో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



జిల్లా కేంద్రంలో హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో అడుగుల భజన



దామరగిద్ద మండలం మద్దెల్‌బీడ్‌లో..



కృష్ణా మండలంలో..



మద్దూరులో..



మాగనూర్‌లో..



యమినోనిపల్లిలో..



ధన్వాడలో మంగళసూత్రం చూపిస్తున్న అర్చకుడు



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు

టోల్ చార్జీల పెంపు సరికాదు

కోయిల్‌కొండ: సామాన్య ప్రజానీకం నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గురువారం అర్ధ రాత్రి నుంచి టోల్‌ప్లాజా రేట్లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవేలపై టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి భారం మోపుతుందని అన్నారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్, కరెంట్ బిల్లులు, నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడు కొనలేని స్థితికి తీసుకురావచ్చన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

అడ్డాకుల: మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం మూలమల్ల జట్టు విజేతగా నిలిచింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో బుధవారం రాత్రి వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం కంచిరావుపల్లి, మూలమల్ల జట్టు ఫైనల్ మ్యాచ్‌లో తలపడగా, మూలమళ్ల జట్టు విజేతగా నిలిచింది. మరికల్, నాగర్‌కర్నూల్ జట్లు మూడు, నాలుగో స్థానాల్లో నిలిచాయి. విజేతలకు సూర్యప్రకాష్ బహుమతులు అందజేశారు. నాలుగో బహుమతి పల్లె బాలవర్ధన్‌రెడ్డి అందజేశారు. మాజీ ఎంపీపీ కృష్ణయ్య, సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ సంతోషి, విండో డైరెక్టర్ పటేల్ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

అడ్డాకుల: కోయిలకొండ మండలం వింజమూరులో అంబేడ్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలోని ఆదర్శ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్ఐ విజయకుమార్‌ను కేవీపీఎస్ ఆధ్వర్యంలో యువకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాల్సిన తరుణంలో ఆయన విగ్రహాలను ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, కాశీం, దశరథరాజు, సుదర్శన్, ప్రసాద్, రాజేందర్, మనోహర్, రమేష్, టోని, ప్రశాంత్, జీవ తదితరులు ఉన్నారు.

గొర్రెల దవాఖాన స్థలం కాపాడాలి



మాట్లాడుతున్న రమేష్

అమరచింత: పట్టణంలో ఎన్నో ఏళ్ల కింద గొర్రెల పెంపకందారుల జీవాల కోసం అప్పట్లో ఏర్పాటు చేసిన దవాఖాన స్థలం తమకే కావాలంటూ యాదవ సంఘం నాయకులు గురువారం శిథిల భవనం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ఏళ్లగా తమ ఆధీనంలో ఉందని భావించిన స్థలాన్ని ప్రస్తుతం తమ సంఘానికి కాదని ఇతరులు కబ్జాచేసే ఆలోచనలో ఉన్నారని ఆరోపించారు. మున్సిపాలిటీ కేంద్రంలో గొర్రెల ఆరోగ్యం కోసం ప్రత్యేక దవాఖానను ఏర్పాటు చేయాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్న స్థలాన్ని ఇతర అవసరాలకు, ఇతరులు ప్రయోజనాలకు ఇవ్వడానికి సిద్ధం కావడం తగదన్నారు. తమకు అప్పట్లో కేటాయించిన స్థలంలో అధునాతన గొర్రెల చికిత్స ఆస్పత్రిని నిర్మించాలని కోరారు. ఈవ్యవహారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముదిరాజ్ రమేష్, పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులుగౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో సమస్యను విన్నవించి యాదవ సంఘం నాయకులకు, ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మేస్త్రీ రాములు, తిరుమలేష్, విష్ణువర్ధన్ యాదవ్, నాగరాజ్, గోపాల్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని సంత్ మఠ మూల మహా సంస్థానం శక్తి పీఠంలో సీతారాముల కల్యాణ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ నేతృత్వంలో సీతారాముల వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శక్తిపీఠం ఆస్థాన గాయకులు గద్వాల చంద్రశేఖర్‌చే సంగీత విభావరి నిర్వహించారు. నటీమణులు శ్వేత, సుమనశ్రీ శక్తి పీఠం సందర్శించి ఆశీస్సులు పొందారు.